TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 362 | శుక్రవారం 17 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## అమెరికా సైనికులను బందీలుగా పట్టుకుంటాం: ఇరాన్ హెచ్చరిక

అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రరూపం దాల్చుతున్నాయి. హోర్ముజ్ జలసంధి వద్ద కొనసాగుతున్న నిర్బంధంపై ఇరాన్ తాజాగా తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఈ నిర్బంధం ఇలాగే కొనసాగితే వేలాది మంది అమెరికా సైనికులను బందీలుగా తీసుకునే అవకాశం ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఇరాన్‌పై అమెరికా నౌకాదళ ఆంక్షలు అమలు చేస్తోంది. ఇరాన్ పోర్ట్‌లను దిగ్బంధనం చేస్తోంది. ఇరాన్ పోర్టుల నుంచి బయటకు వచ్చే, లోపలకి వెళ్లే నౌకలను అమెరికా సైన్యం అడ్డుకుంటోంది. దీని వల్ల ఇరాన్ సముద్ర వాణిజ్యానికి తీవ్రం ఆటంకం కలుగుతోంది. హోర్ముజ్ జలసంధిలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 2

## ఈ రాజ్యాంగ సవరణ బిల్లు దేశ చరిత్రలోనే గొప్పది




2 లో..

- దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టం
- ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు
- 'దేశానికి సరికొత్త దిశ ను సూచించే ప్రయత్నం
- మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం
- ప్రధాని నరేంద్ర మోదీ



పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించా ల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావ కాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశ ను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు.



## అమెరికా-ఇరాన్ మధ్య రెండో దఫా చర్చలు..

### సమాచారం లేదంటున్న పాకిస్థాన్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు చెక్ పెట్టేందుకు అమెరికా-ఇరాన్ రెండో సారి శాంతి చర్చలకు సిద్ధమవుతున్నాయి. మొదటి విడత చర్చలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగాయి. ఆ చర్చలు స్పష్టమైన ఒప్పందం లేకుండానే ముగిశాయి. 2

## రేవంత్ ట్రాప్‌లో సౌత్ ప్రజలు పడరు: రాంచందర్ రావు

హైదరాబాద్,

కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు ఆరోపించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు.రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు.



## తాజ్‌మహల్ తరహాలో చార్మినార్ అభివృద్ధి

ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను చూసేందుకు సందర్శకులు ఎలా తరలివస్తారో, అలా చార్మినార్‌కు కూడా వచ్చేలా అభివృద్ధి చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. టూరిజం ఎండీ గౌతమి, పురావస్తు, కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీతో కలిసి చార్మినార్, సర్దార్ మహల్, చౌమహల్లా ప్యాలెస్, గుల్జర్ హౌస్, పత్తర్‌ఘట్టి, లాడ్ బజార్ తదితర ప్రాంతాలను పరిశీలించారు, టూరిజం ప్రమోషన్‌లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక కట్టడాల అభివృద్ధికి కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. 2



2



## పెట్టుబడులు పెట్టండి.. అమెరికా పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

## డీలిమిటేషన్‌తో తెలంగాణకు అన్యాయం చేస్తే మరో ఉద్యమం తప్పదు: కల్వకుంట్ల కవిత





2

## ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి: నిరంజన్ రెడ్డి

## డీలిమిటేషన్ బిల్లుపై ప్రతిష్ఠంభన..

2

ఎంపీలంతా హాజరుకావాలని కాంగ్రెస్ విజ్ఞప్తి





2

## జనగణన ప్రక్రియ చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది: అమిత్ షా

# ఈ రాజ్యాంగ సవరణ బిల్లు దేశ చరిత్రలోనే గొప్పది

## దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టం

## ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు

## 'దేశానికి సరికొత్త దిశ ను సూచించే ప్రయత్నం

## మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం

## ప్రధాని నరేంద్ర మోదీ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించా ల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశ ను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు.



'పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు.

### అన్ని పార్టీలు మద్దతివ్వండి..

ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయనివ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్ల మెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే. వారు తమ హక్కుల కోసం 30 ఏళ్లుగా పోరాడుతు న్నారు. తమ శక్తి నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ బిల్లు వెనుక ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఈ విషయంలో రాజకీయం చేయొద్దు. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.

### తప్పుడు ప్రచారం వద్దు..

'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ రేపు(శుక్రవారం) ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు.

# అమెరికా సైనికులను బందీలుగా పట్టుకుంటాం: ఇరాన్ హెచ్చరిక

హైద్రాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి

అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రరూపం దాల్చుతున్నాయి. హోర్ముజ్ జలసంధి వద్ద కొనసాగుతున్న నిర్బంధంపై ఇరాన్ తాజాగా తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఈ నిర్బంధం ఇలాగే కొనసాగితే వేలాది మంది అమెరికా సైనికులను బందీలుగా తీసుకునే అవకాశం ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఇరాన్‌పై అమెరికా నౌకాదళ ఆంక్షలు అమలు చేస్తోంది. ఇరాన్ పోర్ట్‌లను దిగ్బంధనం చేస్తోంది. ఇరాన్ పోర్టుల నుంచి బయటకు వచ్చే, లోపలకి వెళ్లే నౌకలను అమెరికా సైన్యం అడ్డుకుంటోంది. దీని వల్ల ఇరాన్ సముద్ర వాణిజ్యానికి తీవ్రం ఆటంకం కలుగుతోంది. హోర్ముజ్ జలసంధిలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. నిర్బంధం కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. హోర్ముజ్ జలసంధిపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నిస్తే తాము ప్రయోగించే తొలి క్షిపణి దాడికే అమెరికా నౌకలు మునిగిపోతాయని వార్నింగ్ ఇచ్చింది. 'హోర్ముజ్‌కు రక్షక భటుడిగా మారాలని ట్రంప్ అనుకుంటున్నారు. అమెరికా వంటి శక్తివంతమైన సైన్యం చేయాల్సిన పనేనా ఇది హోర్ముజ్‌పై ఆధిపత్యం చూపాలని చూస్తే.. మా తొలి క్షిపణి దాడికే మీ నౌకలు మునిగిపోతాయి. అక్కడ ఉన్న అమెరికా సైనికుల ప్రాణాలు కూడా పోతాయి. ఇరాన్‌లో భూతల దాడుల కోసం వచ్చిన అమెరికా సైనికులను బందీలుగా పట్టుకుంటాం' అని ఇరాన్ సుప్రీం లీడర్ సైనిక సలహాదారుడు మోహ్‌సేన్ రెజాయి హెచ్చరించారు.

# అమెరికా-ఇరాన్ మధ్య రెండో దఫా చర్చలు..

## సమాచారం లేదంటున్న పాకిస్థాన్

హైద్రాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు చెక్ పెట్టేందుకు అమెరికా-ఇరాన్ రెండో సారి శాంతి చర్చలకు సిద్ధమవుతున్నాయి. మొదటి విడత చర్చలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగాయి. ఆ చర్చలు స్పష్టమైన ఒప్పందం లేకుండానే ముగిశాయి. అయినప్పటికీ, రెండు దేశాలు మళ్లీ చర్చలు కొనసాగించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ వారం రోజుల్లోనే ఆ చర్చలు జరగొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.రెండో దఫా శాంతి చర్చలు ఎక్కడ నిర్వహిస్తారన్న విషయంపై తమకు ఎలాంటి సమాచారమూ లేదని పాకిస్థాన్ వెల్లడించింది. రెండో విడత చర్చలు జరగనున్నాయి కానీ, వాటి తేదీ, వేదిక ఇంకా ఖరారు కాలేదని పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల ప్రక్రియలో మొదటి నుంచి పాకిస్థాన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఇరు పక్షాల మధ్య సమాచార వారధిలా పని చేస్తోంది. అందువల్లే తొలి విడత చర్చలు పాకిస్థాన్‌లో జరిగాయి. రెండో విడత చర్చలు కూడా త్వరలోనే జరగబోతున్నాయి. అయితే ఇంకా తేదీ, వేదిక ఖరారు కాలేదు ( కాగా, ఈ చర్చలు ముందుకు సాగడంలో కొన్ని కీలక అవరోధాలు కనబడుతున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇరు దేశాల మధ్య నెలకొన్న విభేదాలు, హోర్ముజ్‌ను పూర్తిగా తెరవడం, ఆర్థిక ఆంక్షలు ఎత్తివేయడం మొదలైన అంశాల గురించి చర్చలకు ముందే క్లారిటీ రావాల్సి ఉంది.

# పెట్టుబడులు పెట్టండి.. అమెరికా పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో మంత్రి శ్రీధర్ బాబ ఈరోజు (గురువారం) సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ , సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. ద్వారా 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు.ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్‌ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం.

# ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి: నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి( తీవ్రంగా ఖండించారు. తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్-భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు. భారత రాజ్యాంగానికి లోబడి, పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటం ఫలితంగా తెలంగాణ సాక్షాత్కరించిందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. మిడిమిడి జ్ఞానం, అవగాహన లోపంతో బీజేపీ ఎంపీలు తెలంగాణ ఏర్పాటు మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు.. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ విభజన విషయంలో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, బీజేపీ పార్టీ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# తాజ్‌మహల్ తరహాలో చార్మినార్ అభివృద్ధి

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను చూసేందుకు సందర్శకులు ఎలా తరలివస్తారో, అలా చార్మినార్‌కు కూడా వచ్చేలా అభివృద్ధి చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. టూరిజం ఎండీ గౌతమి, పురావస్తు, కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీతో కలిసి చార్మినార్, సర్దార్ మహల్, చౌమహల్లా ప్యాలెస్, గుల్జర్ హౌస్, పత్తర్‌ఘట్టి, లాడ్ బజార్ తదితర ప్రాంతాలను పరిశీలించారు, టూరిజం ప్రమోషన్‌లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక కట్టడాల అభివృద్ధికి కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.కుతుబ్ షాహీ టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్‌వే నిర్మాణ ప్రతిపాదనలపై పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరా తీశారు. టూంబ్స్‌లోని ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్‌లో జరుగుతున్న పనులను కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహియుద్దీన్‌తో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం రోప్ వే పనుల గురించి చర్చించారు. గోల్కొండ కోట సమీపంలోని బస్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం కటోరా హౌస్, ఖజానా బిల్డింగ్ మ్యూజియంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో టీజీడీసీ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జునరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్‌తో తెలంగాణకు అన్యాయం చేస్తే మరో ఉద్యమం తప్పదు: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్ద కుట్ర అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి, డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందని ఆమె విమర్శించారు.డీలిమిటేషన్ బిల్లుపై ఢిల్లీ వేదికగా కవిత మాట్లాడుతూ.. 'మహిళ బిల్లుకు డీలిమిటేషన్ బిల్లును లింక్ చేయటం పెద్ద కుట్ర. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణకు రాజకీయ ప్రాధాన్యం తగ్గిస్తే ఊరుకునేది లేదు. ఒకవేళ డీలిమిటేషన్ పేరుతో తెలంగాణ సీట్ల సంఖ్యను తగ్గిస్తే, రాష్ట్ర ప్రయోజనాల కోసం మరో ఉద్యమం తప్పదు. మహిళా రిజర్వేషన్లలో కచ్చితంగా బీసీ సబ్ కోటా ఉండాలి. అప్పుడే వెనుకబడిన వర్గాల మహిళలకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం దక్కుతుంది' అని అన్నారు.

# మా అభిప్రాయాన్ని ముందే చెప్పాం.. రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై సోనియా గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:

మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన బిల్లులను నేడు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు. 131వ రాజ్యాంగసవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను మంత్రి మేఘ్‌వాల్ ప్రవేశపెట్టగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాలకు సంబంధించిన బిల్లును అమిత్ షా సభ ముందు పెట్టారు. బిల్లులను అనుమతించాలా? వద్దా? అన్న అంశంపై ఓటింగ్ జరగ్గా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు. ఈ బిల్లులపై 12 గంటల పాటు చర్చ జరగనుంది. అవసరమైతే సమయాన్ని స్పీకర్ పొడిగిస్తారని కేంద్రం పేర్కొంది. రేపు సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరిగే అవకాశం ఉంది.

# డీలిమిటేషన్ బిల్లుపై ప్రతిష్ఠంభన..

## ఎంపీలంతా హాజరుకావాలని కాంగ్రెస్ విజ్ఞప్తి

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి


పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ ప్రక్రియను డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ తెలిపారు. అయితే.. టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరించినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకించాలని ఆయన కోరారు.ఇదిలా ఉండగా.. తమిళనాడులోనూ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీస్తుండగా.. విపక్ష ఐక్యతకు ఇది పరీక్ష కాలంగా మారింది.

# జనగణన ప్రక్రియ చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది: అమిత్ షా

న్యూఢిల్లీ :

ప్రజల్లో ఆందోళన కలిగించేలా విపక్షాల వ్యాఖ్యలున్నాయని హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టకుండా ఎలా చర్చ చేపడతారని, బిల్లు ప్రవేశపెట్టకుండానే ఎలా ప్రశ్నిస్తారని ప్రశ్నించారు. లోక్ సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా ఆమోదం తెలిపారు. సందర్భంగా చర్చ ప్రారంభించిన అమిత్ షా మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల అమలుకు ఈ రెండు బిల్లులు కీలకమని, రాజ్యాంగ సవరణతో పాటు మరో 2 బిల్లులు ప్రవేశ పెడుతున్నామని తెలియజేశారు. బిల్లు సభలో ప్రవేశ పెట్టిన తర్వాత సభ్యులు అభిప్రాయాలు చెప్పవచ్చునని సూచించారు. జనగణన ఎందుకు చేపట్టలేదని సమాజ్‌వాదీ పార్టీ జాతీయ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు అఖిలేష్ యాదవ్ ప్రశ్నిస్తున్నారని అన్నారు. జనగణన ప్రక్రియ చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించిందని, జనగణన ప్రక్రియ ఇప్పటికే మొదలైందని గుర్తించాలని సూచించారు. ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతోందని..ఇళ్లకు ఎలాంటి జాతి ఉండదని, వ్యక్తుల జనగణన జరిగిన సమయంలో జాతి ప్రస్తావన ఉంటుందని, మహిళా రిజర్వేషన్ల కోసం రెండు రాజ్యాంగ సవరణలు తప్పనిసరి అని అమిత్ షా పేర్కొన్నారు.






నేడు రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న శ్రీ వేమ్ నరేందర్ రెడ్డీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు.



రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి...

తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై ఢిల్లీ పార్లమెంట్ రాజ్యసభ ప్రాంగణంలో వేం నరేందర్ రెడ్డి గారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డీ పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ఎమ్మెల్యే తెలంగాణ రాజ కార్పొరేషన్ చేర్మెన్ కవంపల్లి సత్యనారాయణ కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి మాజీ ఎంపీ మధుయాస్కిగౌడ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు హాజరయ్యారు. అనంతరం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి గారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు శుభాకాంక్షలు తెలియజేశారు. వేం నరేందర్ రెడ్డి గారు తన పదవీ కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తారని ఆకాంక్షించారు.

ఈరోజు హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు గ్రామ సర్పంచులతో వీణా గుండె బాబు అధ్యక్షతన నిర్వహించిన 99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రివ్యూ మీటింగ్ లో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో అధికారులదే కీలక పాత్ర అని, పారదర్శకతతో నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి అధికారులు మంచి పేరు తీసుకురావాలని కోరనైనది. కమలాపూర్ మండలంలో పేదలకు పంపిణీ చేయవలసిన 370 డబుల్ బెడ్ రూమ్ గృహములను అతి త్వరలో లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరనైనది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ అయినటువంటి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ గారు, తాసిల్దార్ గారు, విద్యాశాఖ, పోలీస్ శాఖ ,గృహ నిర్మాణ శాఖ వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులను జారీ చేస్తాం

**జీవో 252 లో అవసరమైన మేరకు సవరణలు చేస్తాం**

**జర్నలిజంతో సంబంధం లేనివారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా చూడాలి**

**ఎలైట్ పీపుల్స్ నుంచి జర్నలిస్టులను తొలగించాలి**

**-తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి**

మేడ్చల్:ఏప్రిల్16 అన్వేషనేత్రం ప్రతినిధి






రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాలు, జర్నలిస్టుల అభ్యర్థన మేరకు 252 జీవోలో, అవసరమైన మేరకు సవరణలు చేసి డిపిఆర్ఓలకు పంపిస్తామని చెప్పారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో టియుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మీడియా అకాడమీ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులకు జారీ చేసే అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని సూచించారు. గతంలో కంటే మెరుగైన జీవోను ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు జారీ చేసే కార్డుల విషయమై సబ్ కమిటీ వేశామని ఆ కమిటీ నివేదిక మేరకు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పెద్ద పత్రికల జర్నలిస్టులేవరికీ అన్యాయం జరగదని, ఆయా పత్రికల్లో డెస్క్ సబ్ ఎడిటర్లుగా పనిచేస్తున్న వారందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తారని అన్నారు. జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా యూనియన్ బాధ్యులు జాగ్రత్త వహించాలని సూచించారు. నకిలీ జర్నలిస్టులకు కార్డులు అందకుండా అడ్డుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ కమిటీ సభ్యులకు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి వారికి కూడా అవగాహన కల్పిస్తామన్నారు. హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు అభ్యంతరకరమైందని, ఐఏఎస్, ఐపిఎస్ లు, ఎమ్మెల్యేల జీవితాలతో జర్నలిస్టులను పోల్చడం అభ్యంతర కరమైందన్నారు. జర్నలిస్టులు ఉన్నత వర్గాలు కాదని, ఇటీవల విజయవాడలో జరిగిన ఐజేయు ప్లీనరీ సమావేశంలో తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ సంఘం సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లాలని, సంఘం బలోపేతం కోసం పాటుపడాలని, సభ్యుల సంఖ్య ముఖ్యం కాదని, పనిచేయడం ముఖ్యమన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు అందే విధంగా పాటుపడాలన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ మాట్లాడుతూ, ఆయా జిల్లాల్లో నిర్వహించాల్సిన మహా సభలను మే 15లోగా నిర్వహించాలని మరికొన్ని జిల్లాల సభలను జూన్ 15 లోపు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. అంతకుముందు మూడు మాసాల కాలంలో ప్రమాదాలు, అనారోగ్య కారణాలవల్ల మరణించిన 16 మంది జర్నలిస్టులకు నివాళి అర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ తన నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేశన్ కార్డులు జారీ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు కూడా వైద్య సదుపాయాన్ని కల్పించాలని, ఐజేయు ప్లీనరీలో చేసిన తీర్మానం మేరకు హైదరాబాద్ లో జాతీయ మహిళా జర్నలిస్టుల సదస్సును ఏర్పాటు చేయాలని, జాతీయ న్యూస్ పేపర్స్ కన్ఫడరేషన్ జాతీయ సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించాలని తీర్మానించారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులపై నమోదవుతున్న కేసులపై నిజానిర్ధారణ చేసేందుకు గాను, సీనియర్ పాత్రికేయులతో త్రిసభ్య కమిటీని నియమించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశ నిర్వహణకు మేడ్చల్ జిల్లా కమిటీ ఆతిథ్యాన్ని ఇచ్చింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గంతో పాటు 29 జిల్లాల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. ఇంకా ఈ సమావేశంలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ మాజీద్, జాతీయ ఉపాధ్యక్షులు వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, కే సత్యనారాయణ, అజిత, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. రాములు, కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైసల్ అహ్మద్, బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, శ్రీకాంత్ రెడ్డి, గుండ్రాతి మధు గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, మేడ్చల్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు జి.బాల్ రాజ్ గౌడ్, కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం రాజ్యాంగం కల్పించిన హక్కు

**తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్**

**బిషప్ దుర్గం ప్రభాకర్**

**రెవ. డా. మెసా దేవసహాయం హుజూర్నగర్ అధ్యక్షులు**

**రెవ. డా. జలగం జేమ్స్ - సూర్యాపేట అధ్యక్షులు**

**సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్ :16 (అన్వేషనేత్రం):**

దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించాలని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రభాకర్ అన్నారు హుజూర్నగర్ మున్సిపాలిటీ కేంద్రం, అభిషేక్తుని ప్రార్ధన మందిరం చింతల బజారు నందు జిల్లా నాయకులు పాస్టర్ ఉటుకూరి రాజు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమునకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ గతంలో భారత ప్రభుత్వం రంగనాథ్ మిశ్రా జాతీయ కమిషన్ (2004)ను ఏర్పాటు చేసిందనీ మాజీ సీజేఐ రంగనాథ్ మిశ్రా అధ్యక్షతన, ఇది 2007లో దళిత క్రైస్తవులు వివక్షను ఎదుర్కొంటున్నారని నివేదికను ప్రభుత్వంనకు సమర్పించారనీ దానిని వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. మరియు 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులు ఎస్సీ హోదాను హిందూ, సిక్కు, బౌద్ధ మతం వారికి మాత్రమే పరిమితం చేయడం దళిత క్రైస్తవులకు అన్యాయం చేయడం ఒక్కటే అనీ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 , 15, 16,19, 21, 32 రాజ్యాంగ విరుద్ధం అనీ అన్నారు,రోజు రోజుకు భారతదేశం లో దళిత క్రైస్తవులను అణచివేస్తూ, అర్థకంగా, మానసికంగా దెబ్బతీస్తున్నారని, ముఖ్యంగా రెడ్డి, ఖమ్మ, కాపు, వెలమ, బి. సి అన్నీ ఉపకులాలు క్రైస్తవ మతం మారితే అదే కులం అనుసరిస్తున్నారనీ ఆలాగే దళిత క్రైస్తవులకు కూడా వర్తింప చేయాలనీ డిమాండ్





చేస్తున్నామన్నారు.వాళ్ళకు ఇచ్చిన మత స్వేచ్ఛను దళిత క్రైస్తవులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు,దేశం లోని అన్నీ రాజకీయ పార్టీల వైఖరి కూడా తెలపాలని, త్వరలో అన్నీ రాజకీయ పార్టీల నాయకులను కలిసి ఎక్కడికి అక్కడే వినతి పత్రాలు ఇచ్చి వత్తిడి తేవాలని క్రైస్తవులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో బిషప్ ముల్లంగి జాకబ్ రాజు మెసా దేవసహాయం, జలగం జేమ్స్, తలకప్పల దయాకర్, మాతంగి పీటర్,రెవ. బొక్క ఏలీయా రాజు, రెవ. డా. డి. జాన్ ప్రకాష్, రెవ ఏర్పుల క్రిస్టోఫర్, రెవ. పంది మార్క్,పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ ప్రేమ్ సాగర్,పిట్టల సామెల్,రెవ. సి. హెచ్. కిరణ్ కుమార్, రాపోలు పిలిఫ్, గుగులోత్ రవి నాయక్, కొత్తపల్లి జోసెఫ్. సంజీవ్ కుమార్, బండారు సొలొమోను, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం వల్లనే నిత్యం రోడ్డు ప్రమాదాలు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం మునగాల మండల పరిది ఆకుపాముల గ్రామంలోని మాంటిస్సోరీ పాఠశాలలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ హాజరయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు పాటించకుండ నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఎక్కువ మంది మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన వారే ఉన్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపటంతో రోడ్డు ప్రమాదంలో గాయాలై ఆసుపత్రి పాలై మృతి చెందడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు. చిన్న తప్పు పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందన్నారు. నేటి యువత రేపటి దేశ భవిష్యత్తు అని రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, తమ కుటుంబ సభ్యులకు, తమ స్థానిక ప్రాంతాల్లోని వ్యక్తులకు రోడ్డు భద్రత నియమాల గురించి తెలియజేయాలని సూచించారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# చైనా ఉన్నతిని గుర్తిస్తున్న ప్రపంచం



చైనా, యావత్ ప్రపంచ దేశాలూ అసాధారణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో సి.పి.ఐ(యం) ప్రతినిధి బృందం చైనాలో పర్యటించింది. ఆరుగురు ప్రతినిధులతో కూడిన మా బృందం సెప్టెంబరు 23 నుండి 30 వరకు ఆ దేశ రాజధాని బీజింగ్‌తో పాటు హుబెయీ, ఝెజియాంగ్ ప్రావిన్స్‌లను సందర్శించింది. నేను 40 ఏళ్ళ క్రితం, 1985లో తొలిసారిగా చైనాలో జరిగిన అంతర్జాతీయ యువజన సదస్సుకు హాజరయ్యాను. ఈ శతాబ్దపు తొలి దశాబ్దంలో మరలా చైనాలో అడుగు పెట్టిన నేను ఆ దేశంలో చోటు చేసుకున్న మార్పులు చూసి ఆశ్చర్యపోయాను. బీజింగ్‌లోని తియాన్మెన్ స్క్వేర్‌లో 'నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' (జాతీయ కళా ప్రదర్శనా వేదిక) పేరిట భూగర్భంలో నిర్మించిన సాంస్కృతిక రంగస్థల సమాహార వేదిక ఆసియాలోనే అతి భారీ కట్టడంగా పేరొందింది. స్థానికంగా ఈ కాంప్లెక్స్‌ను 'జెయింట్ ఎగ్'గా పిలుచుకుంటారు. అద్భుతమైన శిల్ప కళా నైపుణ్యంతో నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో ఒకేసారి నాలుగైదు భారీ ఇవెంట్లు నిర్వహించుకోవచ్చు. మౌళిక సౌకర్యాల అభివృద్ధిలోని సృజనాత్మకత, సాంస్కృతిక వైభవాలకు ఇది అద్దం పడుతుంది. గతంలో పర్యటించి నప్పుడు ఇక్కడ చుట్టు పక్కల పరికిస్తూ ఉండిపోయాను. ఈసారి మాత్రం వయోలిన్, గిటార్‌ల వీనుల విందైన కచేరీని అస్వాదించాం. 2021 నాటికి చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్ళు అయ్యింది. ఈ శత వార్షిక సంబరాల్లో భాగంగా చైనా కమ్యూనిస్టు పార్టీ అమలు చేసిన భారీ ప్రజా సంక్షేమ కార్యక్రమాన్ని యావత్ ప్రపంచం ఆసక్తిగా గమనిస్తున్నది. ప్రపంచబ్యాంకు నిర్వచనం ప్రకారం దారిద్య్రరేఖకు దిగువన ఉన్న 80 కోట్ల ప్రజానీకాన్ని చైనా పైకి తీసుకు వచ్చింది. ఈ స్ఫూర్తితోనే కేరళలో సి.పి.ఐ(యం) నాయకత్వాన ఉన్న వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం కూడా దుర్భర దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలను పైకి తీసుకురావడానికి వివిధ అభ్యుదయ కార్యక్రమాలను అమలు చేసిన తీరును గుర్తు చేసుకోవడం సందర్భోచితమని భావిస్తున్నాను. ఈ ఏడాది నవంబర్ నాటికి మన దేశంలో దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ నిలుస్తుంది. చైనా కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా ఈ ఏడాది జులై 15న బీజింగ్‌లో ఒక మ్యూజియమ్ ఏర్పాటు చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఒక దేశ చరిత్రను, పార్టీ చరిత్రను సునిశితంగా ఎలా ప్రదర్శించవచ్చనే దానికి మ్యూజియమ్‌ను ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన కాలం నుండి ఆధునిక కాలం వరకూ వందేళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో సాధించిన విజయాలను కళ్ళకు కట్టినట్లు డిజిటల్ రూపంలో ప్రదర్శించారు. చైనాను సామ్రాజ్యావాద, వలస పాలన నుండి విముక్తి చేసేందుకు సాగించిన పోరాటాన్ని, వివిధ దశలలో అనుసరించిన వ్యూహాలను, ఎత్తుగడలను ఆది నుండి తుది వరకు సచిత్ర రూపంలో ప్రదర్శించారు. మావో జెడాంగ్ నాయకత్వం కుమింటాంగ్‌తో పొత్తు, 1927 తర్వాతి కాలం నాటి చీలిక, పోరాటాలు, లాంగ్ మార్చ్, ఆశేష త్యాగాలు, సమరశీల పోరాటాల ద్వారా సాధించిన విప్లవ విజయం, డెంగ్ జియావో పింగ్ నాయకత్వాన చేపట్టిన ఆధునీకరణ చర్యలు, జియాంగ్ జెమిన్, హుజింటావో నాయకత్వాన కొనసాగిన ఆధునీకరణ పర్వం, 2012 నుండి సీ జిన్‌పింగ్ నాయకత్వాన పార్టీ, దేశం పురోగమిస్తున్న వర్తమాన దశను ఇందులో పొందుపరిచారు. ఈ మ్యూజియంలో 4,548 వస్తువులను ప్రదర్శనకు ఉంచారు. కార్ల్‌మార్క్స్ బ్రసెల్స్ నోట్‌బుక్, చైనా రిపబ్లిక్‌ను ప్రకటించిన రోజున మావో ధరించిన కోటు, టోపీ, మావో చేతి రాత ప్రతులు, కమ్యూనిస్టు ప్రణాళికను చెన్ వాంగ్టూ చైనా భాషలోకి అనువదించిన ప్రతి, లాంగ్ మార్చ్ సందర్భంగా ధరించిన బెల్ట్‌లు, చైనా సైన్యం అమెరికా 31వ పదాతి దళాన్ని ఓడించి కైవసం చేసుకున్న అమెరికన్ జాతీయ జెండా వంటివి చూశాం. మా పర్యటన సందర్భంగా అనేక ద్వైపాక్షిక చర్యలు చోటు చేసుకున్నాయి. అన్నింటిలోకి చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు 'లీ షులేరు' నాయకత్వాన ఉన్న ప్రతినిధి బృందంతో సాగిన చర్యలు ప్రముఖమైనవి. చైనా కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ.(యం), ఇరు పార్టీల మధ్య ఉన్న దీర్ఘకాలిక ధృఢ సంబంధాలను కొనసాగించాలన్న అభిప్రాయం ఈ చర్చల్లో వచ్చింది. ట్రంప్ అధ్యక్షతన అమెరికా ప్రపంచ దేశాల మీద, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దక్షిణాది దేశాల మీద తన ఆధిపత్యాన్ని రుద్దడానికి సాగిస్తున్న ప్రయత్నాలను ఇరు పార్టీలూ గమనంలో ఉంచుకుని, ఈ ప్రయత్నాలను నిలవరించడానికి భుజం భుజం కలిపి నిలబడాలన్న ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈ సందర్భంగా తియాంజిన్‌లో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్స్ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరైన విషయాన్ని గమనంలోకి తీసుకున్నది. భారత్ %–% చైనా దేశాల మధ్య రాయబార సంబంధాలు నెలకొని 75 ఏళ్లు కావొస్తున్న సందర్భం ఇది. షాంఘై కోఆపరేషన్ వేదికతో పాటు బ్రిక్స్ కూటమిలో కూడా రెండు దేశాలూ వాటి వంతు పాత్ర పోషిస్తున్నాయి. రాబోయే కాలంలో భారత్, చైనాలు వంతుల వారీగా బ్రిక్స్ అధ్యక్ష స్థానాన్ని నిర్వహించనున్నాయి. భారత్ %–% చైనాలు చర్చల ద్వారా రెండు దేశాల మధ్య నెలకొన్న సమస్యలు పరిష్కరించుకోవాలని చైనా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ(ఎం) ప్రతినిధి బృందాలు అభిప్రాయపడ్డాయి. రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడడం ఇరు దేశాలకూ లాభదాయకం కావడంతో పాటు ప్రపంచ శాంతికి, ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుంది

## మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ – కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

## రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ–పేపర్ చందా ఈ–పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా రెైట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

## ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్..

ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



# మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా హెచ్.ఆర్. మోహన్ గారికి ఘన సన్మానం

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన హెచ్.ఆర్. మోహన్ గారికి నాచారం ప్రాంతంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గౌరవనీయులు మల్లెల నర్సింగ్ రావు గారు మరియు ఎంఆర్పీఎస్ నాయకులు మాదిగ అంజి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో నాచారం అంబేద్కర్ స్టాచ్యూ కమిటీ అధ్యక్షులు నర్సింగ్ రావు గారు, అంబేద్కర్ స్టాచ్యూ కమిటీ జనరల్ సెక్రెటరీ ఏర్పుల చిన్న గారు నాచారం జేఏసీ చైర్మన్ కరాటే శ్రీరామ్ గారు, నాచారం మైనారిటీ జేఏసీ





చైర్మన్ ఎండి సోను గారు, నాచారం డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన గంటి రాజు గారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడాల సంతోష్ రెడ్డి గారు, నవీన్ గౌడ్ గారు, గౌడెల్లి లలిత్ కుమార్ రాకేష్ రాజబాబు గారు (మున్నూరు కాపు సంఘం నాయకులు) తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మల్లెల నర్సింగ్ రావు గారు మాట్లాడుతూ, హెచ్.ఆర్. మోహన్ గారు అంచెలంచెలుగా కార్యకర్తగా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి, ఎన్ఎస్యూఐ మరియు యూత్ కాంగ్రెస్ నుండి ఎదిగి, క్రమశిక్షణతో పనిచేస్తూ ఈరోజు జిల్లా అధికార ప్రతినిధిగా ఎదగడం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి క్రమశిక్షణ గల నాయకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. హెచ్.ఆర్. మోహన్ గారు మాట్లాడుతూ, తనకు ఈ గౌరవాన్ని అందించిన మల్లెల నర్సింగ్ రావు గారు, మాదిగ అంజి గారు మరియు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ తనకు ఈ పదవి రావడానికి ప్రధానంగా కారణమైనటువంటి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గౌరవనీయులు శ్రీ మందుమూల పరమేశ్వర్ రెడ్డి గారికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారికి తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి మరియు ప్రజాసేవకు మరింత కట్టుబడి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది.



ఆరోగ్య శాఖ మంత్రి గౌ, శ్రీ,దామోదర్ రాజనర్సింహులు అన్నగారికి డయాలసిస్ పేషెంట్ల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు,హుజురాబాద్ నియోజకవర్గంలో జమ్మికుంట, కమలాపూర్ మండల కేంద్రాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో 30 లక్షలతో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం–తిప్పారపు సంపత్

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ.. రూ.10 లక్షల బిల్లు పాస్ చేసేందుకు రూ.30 వేల డిమాండ్:




విద్యుత్ లైన్ల మరమ్మతులకు సంబంధించిన బిల్లును మంజూరు చేసేందుకు లంచం ఆశించిన నల్గొండ జిల్లా దేవరకొండ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ) సిరికొండ సైదులు ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. కంబాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో అక్టోబర్ 2025లో వీచిన గాలివానకు దెబ్బతిన్న 33/11 కేవీ విద్యుత్ లైన్లను ఓ వ్యక్తి పునరుద్ధరించాడు. ఇందుకు సంబంధించిన రూ.10 లక్షల బిల్లును ప్రాసెస్ చేసి పై అధికారులకు పంపేందుకు సదరు ఏడీఈ రూ.30 వేలు డిమాండ్ చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, ఏప్రిల్ 16న తన కార్యాలయంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా సైదులును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, అతని వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన మన ప్రియతమ నాయకులు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు..







# తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లు..


తెలంగాణ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తేజస్వి సూర్య వెంటనే తన మాటలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.స్పీకర్ ఓం బిర్లా కి లేఖ ద్వారా పిర్యాదు చేస్తున్న తెలంగాణ పై అవహేళనగా మాట్లాడిన తేజస్వి సూర్య పార్లమెంట్ సభ్యత్వాన్ని తొలగించి బర్తరఫ్ చేయాలి..తేజస్వి మాటలు పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలితెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పైలోక్ సభ , రాజ్యసభ లో పాస్ చేసిన బిల్లులు అవమానపరుస్తుంటే తెలంగాణ నుండి ఎంపికైన 8 మంది బిజెపి పార్లమెంట్ సభ్యులు చీము నెత్తురు లేకుండా వాటిని విని ఎంజాయ్ చేసే దౌర్భాగ్య పరిస్థితి ఉంటే తెలంగాణ తల్లి రోదించే పరిస్థితి ఉందితెలంగాణ పై బీజేపీ ఎంపీ తేజస్వి మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం , అమరవీరులకు అవమానపరచడమే కాదు ఉద్యమస్ఫూర్తికి విఘాతం కలిగించేలా మాట్లాడారు..తెలంగాణ రాష్ట్రం రాజ్యాంగంగా ఏర్పడలేదా..? దీర్ఘకాలిక సమస్య కు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకొని బీజేపీ నేతలు కీర్తిశేషులు సుష్మా స్వరాజ్ తెలంగాణ బిల్లుకు మద్దతు ఇస్తే ఇప్పుడు ప్రధాని నుండి మొదలుకొని మొన్న టీడీపీ ఆంధ్రా ఎంపీ పార్లమెంట్ గురించి




తెలంగాణ ఏర్పాటు గురించి మాట్లాడుతున్నారు..ప్రతి ఒక్కరికి చులకనవుఅతుంది..బిడ్డ జాగ్రత్త


విభజన తరువాత ఎవరి బతుకులు వాళ్లు బతకాలనుకుంటేజ్ఞనం లేకుండా అజ్ఞానంతో పార్లమెంట్ వ్యవస్థలో రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా బీజేపీ ఎంపీ తేజస్వి మాట్లాడిన మాటలు దేశ ప్రజాస్వామ్యానికి అగౌరవం..ప్రధాన మంత్రి గారు వాటిని వినాలి.. మా నాయకుడు రాహుల్ గాంధీ గారికి మెయిల్ చేశాం..తేజస్వి మాట్లాడిన మాటలు పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలిలోకసభ స్పీకర్ స్పందించి పార్లమెంట్ ద్వారా పాస్ అయిన బిల్లును అవహేళన చేస్తున్న మాటలపై రికార్డుల నుండి తొలగించడమే కాదు అతని పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న..తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మ త్యాగాలు చేసి ప్రజాస్వామికంగా చట్టాల ద్వారా తెచ్చుకున్నాం..బీజేపీ నేతలు ఇష్టారీతిన మాట్లాడితే ఎవరు ఎందుకు స్పందించడం లేదు..తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు గారికి ఇప్పటికైనా మీకు తెలంగాణ రక్తం ఉంటే..కిషన్ రెడ్డి, బండి సంజయ్,లక్ష్మణ్ ,8 మంది ఎంపీలు మీరు తెలంగాణ బిడ్డలు అయితే తెలంగాణ తల్లిని అవమానపరుస్తుంటే చూస్తూ ఊరుకుంటే మంచిదా..ఇప్పటికైనా మీరు మాట్లాడకుండా ఉంటే తల్లికి ద్రోహం చేసినవారిగా మిగులుతారు ఆనాడు కోసం రాజీనామా చేయకుండా పరారైన వ్యక్తి ..తెలంగాణ కు ప్రాధాన్యం వహిస్తున్న కేంద్ర మంత్రిగా తెలంగాణ ఏర్పాటు ను కించపరుస్తూ ప్రధాని మాట్లాడితే మంత్రి పదవి నుండి తొలగిస్తారేమో అని మీరు బయటపడ్డారనుకున్న..అమిత్ షా మాట్లాడిన ,టీడీపీ ఎంపీ తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన , ఈరోజు బీజేపీ ఎంపీ మాట్లాడిన మీరు ఎందుకు స్పందించలేదు..తెలంగాణ ఏర్పాటు పై ఇంత అక్కసు వివక్ష మంచిది కాదు.. తెలంగాణ ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడింది ప్రజాస్వామిక ఫెడరల్ సిస్టమ్ లో తెలంగాణ విభజనను అవహేళన చూస్తుంటే మీరెందుకు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు..తెలంగాణ ఏర్పాటు జరిగిన లోకసభ లోనే అవహేళన గా మాట్లాడుతున్నారుబీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు,బీజేపీ ఎంపీలు ఈ అంశాన్ని తేలికగా తీసుకుంటే మంచిది కాదు..తెలంగాణ ఏర్పాటు ను అవమానపరుస్తుంటే వారికి చట్ట రీత్యా బుద్ధి చెప్పే ప్రక్రియ జరగాలితెలంగాణపై అవమానకరంగా మాట్లాడే పార్టీ నాయకులు తెలంగాణలో తిరగగలుగుతున్నారంటే ప్రజాస్వామ్యం లో లా అండ్ ఆర్డర్ బాగుంది ఆలోచన చేస్తున్నాం.మీరు కన్నతల్లికి ద్రోహం చేసి తిరుగుతున్నట్టుగా భావిస్తాం తెలంగాణ ఏర్పాటు ను ఇండియా పాకిస్తాన్ ఏర్పాటుగా భావించిన ఎంపీని వెంటనే పార్లమెంట్ సభ్యత్వం నుంచి భర్తరాఫ్ చేయాలి..ఆయన మాట్లాడిన మాటలు రికార్డుల నుండి తొలగించాలి..తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు వెంటనే స్పందించాలి తెలంగాణ ఉద్యమకారులు , అమరవీరుల కుటుంబాలు ఈ అంశం మీద స్పందించాలి..లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా గారికి లేఖ ద్వారా పంపిస్తున్న.. ఎంపీ తేజస్వి పై చర్యలు తీసుకోవాలి

మాజీ పార్లమెంట్ సభ్యులం నేరుగా స్పీకర్ కు కలిసి ఫిర్యాదు చేస్తాంరాష్ట్ర ఏర్పాటు ను ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవమానపరచడమే బిల్లు పాస్ అయిన విధానాన్ని వ్యతిరేకించడం అప్రజా స్వామీకమే.. ఇది భారతీయ జనతా పార్టీ విధానం తెలంగాణ భారతీయ జనతా పార్టీ వైఖరి చెప్పే ప్రయత్నం చేస్తాం..తెలంగాణ కోసం కొట్లాడినా ప్రతి వ్యక్తి రాజకీయాలకు అతీతంగా మాట్లాడాలితేజస్వి సూర్య డి లిమిటేషన్ మీద మహిళా రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీ విధానాల మీద మాట్లాడిన అభ్యంతరం లేదు తెలంగాణ పట్ల అక్కసు తో మాట్లాడారు వారి వ్యాఖ్యలకు మద్దతు ఇస్తే వారిని తెలంగాణ బిడ్డగా గుర్తించం.. వారికి తెలంగాణ రక్తం లేదు గా భావిస్తాం..కాకినాడ తీర్మానం మీరేకదా చేసింది.. మూడు రాష్ట్రాలు ఏర్పడినప్పుడు తెలంగాణ ఎందుకు ఏర్పాటు చేయలేదు.. అమరవీరులు చనిపోవడానికి మీ పార్టీ విధానాలే కారణం..









# నల్గొండ జిల్లా నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండేటి మల్లయ్య





తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు

నల్లగొండ మండలం మేళ్ల దుప్పలపల్లికి గ్రామానికి చెందిన మనిమద్దె సబితా, క్రీ.శే. సైదులు గార్ల కుమారుడు చందు ప్రకాశ్ కీర్తన వివాహ మహోత్సవ నల్గొండ కోటిరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గౌరవ శ్రీ కొండేటి మల్లయ్య గారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ యాదవ్ దుప్పలపల్లి మాజీ సర్పంచ్ మనిమద్దే నరసింహ వెంకటేష్ మనిమద్దే మల్లయ్య అనేకమంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.







ఇంజనీరింగ్ రంగంలో దూసుకెళ్తున్న తెలంగాణ
2023--25 మధ్య 117.9 శాతం పారిశ్రామిక అభివృద్ధి
కేవలం రెండేళ్లలో నాలుగు రెట్లు పెరిగిన ఎగుమతులు
రక్షణ, ఏరోస్పేస్ విభాగాల్లో వేగవంతమైన ప్రగతి
పరిశ్రమల విస్తరణతో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు

# “ అడగండి... అమ్మయినా అన్నం పెట్టదు !

## పార్లమెంట్ సీట్లు పెరిగితే మిర్యాలగూడకు అవకాశం ?

## డీలిమిటేషన్ చర్చల్లో కొత్త రాజకీయ సమీకరణాలు ”


సీట్లు పెరుగుతాయనే వార్తలు వస్తున్నాయి... కానీ ఫైనల్ మ్యాప్ ఇంకా ఢిల్లీలోనే ఉంది. అయితే గణితం మాత్రం స్పష్టంగా చెబుతోంది---అసెంబ్లీ సీట్లు పెరిగితే, ప్రస్తుత నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధి మరింత విస్తరించి పెద్దదవుతుంది. అలాంటి పరిస్థితిలో సమతౌల్యం కోసం మార్పులు తప్పవు.

డీలిమిటేషన్ నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయ చర్చలు మళ్లీ వేడెక్కుతున్నాయి. “అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయా? పెరిగితే అవి ఏ పార్లమెంట్ పరిధిలోకి వస్తాయి?” అనే ప్రశ్నలు ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అధికారిక ప్రకటనలు ఇంకా వెలువడకపోయినా, జనాభా పెరుగుదల, భౌగోళిక విస్తీర్ణం, పరిపాలనా అవసరాలు---అల్ కాంబిన్ అవుతూ మార్పులు తప్పవని సంకేతాలు ఇస్తున్నాయి.

డీలిమిటేషన్ ప్రక్రియలో ముందుగా అసెంబ్లీ నియోజకవర్గాలను పునర్విభజించి, తర్వాత వాటిని లోక్‌సభ నియోజకవర్గాల్లో సమతౌల్యంగా కలుపుతారు. సాధారణంగా ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో 6--7 అసెంబ్లీలు ఉండేలా ప్రణాళిక చేస్తారు. కాబట్టి జిల్లాలో 5--6 అసెంబ్లీ సీట్లు పెరిగితే, ప్రస్తుత నిర్మాణం ఒత్తిడికి లోనవడం సహజం.

ఈ క్రమంలో నల్గొండ ప్రాంతానికి రెండు ప్రధాన మార్గాలు కనిపిస్తున్నాయి.

మొదటి మార్గం---కొత్త పార్లమెంట్ నియోజకవర్గం సృష్టించడం. మిర్యాలగూడ భౌగోళికంగా మధ్యలో ఉండటం, పరిసర ప్రాంతాలతో అనుసంధానం ఉండటం వల్ల ఇది సహజ కేంద్రంగా కనిపిస్తోంది. మిర్యాలగూడతో పాటు హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, కోదాడ, సూర్యాపేట వంటి ప్రాంతాలను కలిపి ఒక కొత్త లోక్‌సభ నియోజకవర్గం రూపొందే అవకాశాన్ని విశ్లేషకులు సూచిస్తున్నారు.



ఈ మార్పుతో ప్రస్తుత నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం పరిమాణం తగ్గి, మిగతా ప్రాంతాలు పునర్వ్యవస్థీకరించబడే అవకాశం ఉంది.

రెండవ మార్గం---కొత్త పార్లమెంట్ సీటు సృష్టించకుండా, ఇప్పటికే ఉన్న నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం మరియు భువనగిరి లోక్‌సభ నియోజకవర్గాలకు అదనపు అసెంబ్లీ సీట్లను జోడించడం. ఈ విధానంలో ఒక్కో నియోజకవర్గం విస్తీర్ణం పెరిగి, పరిపాలనా పరంగా భారంగా మారే అవకాశం ఉంది.

ఈ పరిస్థితుల్లో పరిశీలిస్తే, అసెంబ్లీ సీట్లు గణనీయంగా పెరిగిన సందర్భంలో కొత్త పార్లమెంట్ నియోజకవర్గం సృష్టించే అవకాశాలే బలంగా కనిపిస్తున్నాయి.

డీలిమిటేషన్ భాగంగా దేశవ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాలు పెరిగితే, మిర్యాలగూడ కూడా చిత్రపటంలో పార్లమెంట్ నియోజకవర్గంగా రూపుదిద్దుకునే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం వెలువడుతోంది.

మొత్తం మీద, ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయ పటంలో ఒక కీలక మార్పు దశ దగ్గరపడుతోంది.

సీట్లు పెరుగుతాయా లేదా అన్నది కాలమే నిర్ణయిస్తుంది...

కానీ ఒక విషయం మాత్రం ఖాయం---
“సీట్లు పెరిగితే గణితం ఒక్కటే చెబుతుంది...
సమతౌల్యం కోసం మార్పులు తప్పవు; ఆ మార్పుల్లో మిర్యాలగూడ వంటి కేంద్రాలకు ప్రాధాన్యం దక్కే అవకాశం ఉంది .”

అడగండి... అమ్మయినా అన్నం పెట్టదు !
ప్రజల నుంచి స్వరం బలంగా వస్తేనే మ్యాప్‌లో మార్పు కనిపిస్తుంది !

--- గుడిపాటి సైదులు బాబు

ఈ రోజు మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా మంచి విషయం. ఇది మహిళలకు రాజకీయాల్లో మంచి అవకాశం కల్పించే ఒక ముఖ్యమైన అడుగు.మహిళా బిల్లును ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మోడీ గారికి నా ధన్యవాదాలు.మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధి గారికి,జవీ రేవంత్ రెడ్డీ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.ఇది ఒక్కరోజులో జరిగిన విషయం కాదు. ఇప్పటికే 2018లో రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి మోదీ గారికి లేఖ రాసి, మహిళలకు చట్టసభల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.అందుకు సంబంధించిన అడుగులు ఈరోజు చట్టసభల్లో పడటం అభినందనీయం.దేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారిత కోసం కృషి చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మహిళల కోసం మంచి పథకాలు అమలు అవుతున్నాయి. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అందిస్తున్నారు. అలాగే మహిళలు ఆర్థికంగా బలపడేందుకు సహాయం చేస్తున్నారు.ఉద్యోగాల్లో మహిళలకు అవకాశాలు పెంచడం, పోలీస్ శాఖలో అవకాశాలు ఇవ్వడం, మహిళల భద్రత కోసం చర్యలు తీసుకోవడం మంచి విషయం.కూకట్పల్లి నియోజకవర్గంలో ఇంచార్జి బండి రమేష్ గారు మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మహిళకు ఇవ్వడం ఒక మంచి నిర్ణయం. అలాగే ప్రతి స్థాయిలో మహిళలకు అవకాశాలు ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది.రేవంత్ రెడ్డి గారు తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారు. హైదరాబాద్‌ను మంచి నగరంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందుతున్నందుకు దేశంలోని మహిళ సోదరీమణులకు నా శుభాకాంక్షలు



మీ గాదె శివ
కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు



డిలీమిటేషన్, మహిళా బిల్లు రిజర్వేషన్ పైన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల దగ్గర నిరసన ధర్నాలో పాల్గొన్న... కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న డిలీమిటేషన్ ( నియోజకవర్గల పునర్ వ్యవస్తీకరణ) 2011 జనాభా లెక్కల ప్రకారం చేస్తే దక్షణ భారతదేశం లో పార్లమెంట్ స్థానాలు తక్కువ అయ్యే అవకాశం ఉండడం వలన, 2026 జనాభా లెక్కల తరువాతనే డిలీమిటేషన్ చేయాలనీ...

చట్టసభల్లో మహిళా బిల్లు రిజర్వేషన్ ద్వారా దొరపోయి దొరసాని వస్తది, పటేల్ పోయి పటేళమ్మ వస్తది తప్ప ూజ, ూ, ూదీజ ప్రజలకి ఉపయోగం లేదు,


మహిళా రిజర్వేషన్లో కూడ ఔఉ్ష్ర ×అ ఃష్ట్రవ =వంవతీజుఃఅశీఅ ఉండాలని డిమాండ్ చేయడం జరిగింది....

-బోడ సునీల్ మాదిగ
వీూా రాష్ట్ర ఉపాధ్యక్షులు



ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ జావేద్ గారి అంతిమ యాత్రలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గారితో కలిసి పాల్గొని, ముస్లిం సంప్రదాయం ప్రకారం నిర్వహించిన అంత్యక్రియల్లో వారి భౌతిక కాయానికి నివాళులర్పించిన రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్ గారు, పిసిసి ప్రధాన కార్యదర్శి అనుములపురి రవిబాబు గారు ఈ సందర్భంగా తండు శ్రీనివాస్ యాదవ్ గారు మాట్లాడుతూ జావేద్ గారి మరణం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా ఖమ్మం నగర రాజకీయాలకు తీరని లోటు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం ఆయన అంకితభావం, సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. కష్టకాలంలో కూడా పార్టీ వెంటే ఉండి, క్రమశిక్షణ గల నాయకుడిగా ఆయన ఆదర్శంగా నిలిచారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి అన్ని విధాలా పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటాయని భట్టి గారు భరోసా ఇవ్వడం జరిగింది.








# అస్సాం సీఎం హిమంత బిశ్వాస్ శర్మ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి,హిమంత బిశ్వశర్మను మళ్లీ సీఎం చెయ్యొద్దు: పిడమర్తి రవి




అన్వేషనేత్రం ప్రతినిధి

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై వివక్షపూరిత, అనుచిత వ్యాఖ్యలు చేసిన అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వాస్ శర్మపై తక్షణమే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఈ రోజు నారాయణగూడ పోలీస్ స్టేషన్ లో అస్సాం సీఎం పై ఫిర్యాదు చేశారు.వారం రోజుల క్రితం అస్సాం సీఎం హిమంత బిశ్వాస్ శర్మ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారిని ఉద్దేశించి కులవివక్షకు దారితీసే విధంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం అన్యాయమని రవి అన్నారు. ఖర్గేను “పిచ్చివాడు”, “పాతాళ లోకం నుంచి వచ్చినవాడు” అంటూ ఎద్దేవా చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇలా కులాలు, మతాల పేరుతో వివక్షను రెచ్చగొట్టి, ఆ పునాదులపై విద్వేష రాజకీయాలు నడపడం కొందరికి అలవాటైందని ఆయన విమర్శించారు. ఇది కేవలం ఒక నాయకుడిపై చేసిన విమర్శ మాత్రమే కాకుండా, ఒక సమాజాన్ని అవమానించే చర్యగా భావించాలన్నారు.కులాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లాభాలు పొందాలనే ప్రయత్నం చేసే హిమంత బిశ్వాస్ శర్మలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఏఐసీసీ అధ్యక్షులు,ప్రతిపక్ష నేతపై చేసిన అవమానకర వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, యావత్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రవి డిమాండ్ చేశారు. అంతేకాకుండా, హిమంత బిశ్వాస్ శర్మపై అన్ని దళిత సంఘాలు, ప్రజా సంఘాలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయాలని పిడమర్తి రవి పిలుపునిచ్చారు.

## తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు

గారి తేది: 17.04.2026 శుక్ర వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.




1. ఉదయం 10.30 గంటలకు నూతన్ కల్ మండల కేంద్రంలో ×ఖూ వారి ఆధ్వర్యంలో జరిగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ౡాజ) ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.
2. ఉదయం 11.00 గంటలకు నూతన్ కల్ మండలం అలుగునూరు ఇ రోడ్ వద్ద ×ఖూ వారి ఆధ్వర్యంలో జరిగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.
3. ఉదయం 11.30 గంటలకు నూతన్ కల్ మండలం లోని లింగంపల్లి గ్రామంలో ×ఖూ వారి ఆధ్వర్యంలో జరిగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.
4. మధ్యాహ్నం 12.00 గంటలకు నూతన్ కల్ మండలం దిర్శనంపల్లి గ్రామంలో ×ఖూ వారి ఆధ్వర్యంలో జరిగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.
5. మధ్యాహ్నం 2.00 గంటకు నూతన్ కల్ మండలం ఎర్ర పహాడ్ గ్రామంలో ×ఖూ వారి ఆధ్వర్యంలో జరిగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారుఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబందిత అధికారులు, గ్రామ సర్పంచులు లిమండల అధ్యక్షులులిమండల కాంగ్రెస్ పార్టీని కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ౹ాూజూ చైర్మన్లు డైరెక్టర్లు, సేవాదళ్,×చీఖజ,చీూఖ×సోషల్ మీడియా ,గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది...



నకిరేకల్ పట్టణానికి చెందిన కందాల సుశీలమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదిన కర్మకు హజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన.,
ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు



ప్రభుత్వ సలహాదారు సముద్రాల వేణుగోపాలచారి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు –గొర్ల ఐలేష్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి – చొప్పరి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు రాంబాబు వడ్లూరి తిరుపతి తదితరులు పాల్గొని
బిసి రిజర్వేషన్ విషయంలో కేంద్రం పై ఒత్తిడి పెంచాలని అందుకోసం
బిసి వర్గాలన్నీ ఐక్యంకావాలని
మీ లాంటి పెద్దల సహకారం ఉండాలని కోరారు

# విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు ఏమాత్రం సరికాదు..!




అన్వేషనేత్రం ప్రతినిధి

ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి..ఉన్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్..!ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది.. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను అందరూ గౌరవించాలి..రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది....?



తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన గౌరవనీయులు పెద్దలు వేం నరేందర్ రెడ్డి ఈరోజు న్యూఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేస్తుండగా ఆ కార్యక్రమంలో ఆయనను మార్యద పూర్వకముగా తెలంగాణ భవన్
మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ
జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి
కలిసి శాలువాతో సత్కరించి
శుభాకాంక్షలు తెలియజెయడం జరిగినది
జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్




# “నకిరేకల్ మండల స్థాయి సమావేశం”










నకిరేకల్ :–అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు నకిరేకల్ పట్టణంలోని సత్యసాయి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన “నకిరేకల్ మండల స్థాయి సమావేశం” కార్యక్రమంలో పాల్గొన్న,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత–శ్రీనివాస్, మండల అధికారులు, మండల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ :–తెలంగాణ వ్యాప్తంగా 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి చెప్పడం జరిగింది.ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి, విద్యపైన ప్రత్యేక దృష్టి ఉంది.గడిచిన 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్లు అప్పు చేశారు.ప్రజల ప్రాణాలు కాపాడుకోవాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను తెచ్చుకున్నాం.త్వరలో మండల కేంద్రంలో ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఎంఈఓ నూతన కార్యాలయ భవనాల నిర్మాణం చేస్తాం.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# టీ20లో విరాట్ కోహ్లీ రికార్డ్డు

రన్ మేషిన్ విరాట్ కోహ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రికార్డులు సృష్టిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై ముంబై వేదికగా ఆడుతూ అరుదైన ఘనత సాధించాడు. ముంబై ఇండియన్స్ పై వెయ్యి పరుగులు చేసిన మొదటి క్రికెటర్‌గా కోహ్లీ చరిత్రలో నిలిచాడు. ఛాంపియన్స్ లీగ్ టీ20, ఇండియన్ ప్రీమియర్ లీగ్ రెండింటిలోనూ కలిపి ముంబై జట్టుపై కింగ్ కోహ్లీ వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన ఏకైక క్రికెటర్‌గా నిలిచాడు. వాంఖడే మైదానంలో ఆదివారం రాత్రి జరుగుతున్న మ్యాచ్‌లో 20 పరుగులు చేయడంతో కోహ్లీ ఈ ఘనత సాధించాడు. ఈ విషయంలో అతను భారత బ్యాటర్లు కేఎల్ రాహుల్, శిఖర్ ధావన్‌లను అధిగమించాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్ ఎక్కువ దూరంలో లేరు. విరాట్ రికార్డు మాత్రం చారిత్రాత్మకమైనది. ఎందుకంటే అతను ఒకే జట్టు తరఫున ఆడుతూ ప్రత్యర్థి జట్టుపై ఏకంగా వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ముంబైకి వ్యతిరేకంగా వెయ్యి పరుగులు చేయడానికి కేవలం 23 పరుగుల చేరువలో ఉన్నాడు. అయితే కోహ్లీ మాత్రం ఒకే జట్టుకు ఆడుతూ ఈ ఫీట్ నమోదు చేసిన ఏకైక క్రికెటర్.

ముంబై: రన్ మేషిన్ విరాట్ కోహ్లీ 2026లో రికార్డులు సృష్టిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై ముంబై వేదికగా ఆడుతూ అరుదైన ఘనత సాధించాడు. ముంబై ఇండియన్స్ పై వెయ్యి పరుగులు చేసిన మొదటి క్రికెటర్‌గా కోహ్లీ చరిత్రలో నిలిచాడు. ఛాంపియన్స్ లీగ్ టీ20, ఇండియన్ ప్రీమియర్ లీగ్ రెండింటిలోనూ కలిపి ముంబై జట్టుపై కింగ్ కోహ్లీ వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన ఏకైక క్రికెటర్‌గా నిలిచాడు వాంఖడే మైదానంలో ఆదివారం రాత్రి జరుగుతున్న మ్యాచ్‌లో 20 పరుగులు చేయడంతో కోహ్లీ ఈ ఘనత సాధించాడు. ఈ విషయంలో అతను భారత బ్యాటర్లు కేఎల్ రాహుల్, శిఖర్ ధావన్‌లను అధిగమించాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్ ఎక్కువ దూరంలో లేరు. విరాట్ రికార్డు మాత్రం చారిత్రాత్మకమైనది. ఎందుకంటే అతను ఒకే జట్టు తరఫున ఆడుతూ ప్రత్యర్థి జట్టుపై ఏకంగా వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ముంబైకి వ్యతిరేకంగా వెయ్యి పరుగులు చేయడానికి కేవలం 23 పరుగుల చేరువలో ఉన్నాడు. అయితే కోహ్లీ మాత్రం ఒకే జట్టుకు ఆడుతూ ఈ ఫీట్ నమోదు చేసిన ఏకైక క్రికెటర్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో విరాట్ కోహ్లీ 4 వేర్వేరు జట్లపై వెయ్యికి పైగా పరుగులు చేశాడు. కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్‌పై 1174 పరుగులు చేయగా, పంజాబ్ కింగ్స్‌పై 1159 పరుగులు చేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌పై కూడా వెయ్యికి పైగా పరుగులు చేసి సరికొత్త రికార్డులు నమోదు చేస్తున్నాడు. ముంబై ఇండియన్స్‌తో ఆదివారం జరుగుతున్న మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లీ ముంబై ఇండియన్స్‌పై 922 పరుగులు చేశాడు. ఇతర టోర్నీలలోనూ ముంబైపై పరుగులు చేశాడని తెలిసిందే. ముంబైకి వ్యతిరేకంగా వెయ్యి పరుగులు పూర్తి చేయడానికి ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 78 పరుగులు చేయాల్సి ఉంది. చరిత్రలో 8 వేలు లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక బ్యాటర్ కోహ్లీనే.





# కొత్త వివాదంలో చిక్కుకున్న యుజ్వేంద్ర చాహల్

టీమిండియా లెగ్ స్పిన్నర్, ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ తరఫున ఐపీఎల్ 2026లో ఆడుతున్న యుజ్వేంద్ర చాహల్ ఓ కొత్త వివాదంలో చిక్కుకున్నాడు. బోల్డ్ నటిగా పేరు తెచ్చుకున్న తానియా ఛటర్జీ.. చాహల్ తనకు ఇన్‌స్టాగ్రామ్‌లో పర్సనల్ మెసేజ్ పంపాడంటూ సంచలన ఆరోపణలు చేసింది. దీనికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆమె తన ఫోన్‌ను మీడియా ప్రతినిధులకు చూపిస్తూ.. చాహల్ తన ఫోటోకు స్పందిస్తూ .."ఆప్ క్యూట్ హో" (మీరు చాలా క్యూట్‌గా ఉన్నారు) అని మెసేజ్ చేసినట్లు పేర్కొంది. ఉల్లు, గందీ బాత్ వంటి ఓటీటీ సిరీస్‌ల ద్వారా పాపులర్ అయిన తానియా ఛటర్జీ.. ఈ విషయాన్ని కెమెరాల ముందు బయటపెట్టారు. చాహల్ పంపిన మెసేజ్ ను తాను చాలా ఆలస్యంగా చూశానని.. అందుకే చాహల్‌కు రిప్లై ఇవ్వదని తానియా వివరించారు.

# ఐపీఎల్ నుంచి రోహిత్ శర్మ ఔట్.. !?

ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం సాయంత్రం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు చేదు జ్ఞాపకాన్ని మిగిల్చింది. డిఫెండింగ్ ఛాంపియన్ బెంగళూరు చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటి వరకు 4 మ్యాచ్ లు ఆడిన ముంబై టీం కేవలం ఒక్క మ్యాచ్ లోనే గెలిచి, 3 మ్యాచ్ లు ఓడిపోయింది. ఈక్రమంలో ముంబై జట్టుకు మరో బిగ్ షాక్ తగిలింది. రోహిత్ శర్మకు తొడ కండరాల గాయం (హాంస్ట్రింగ్) కావడం జట్టును మరింత కష్టాల్లోకి నెట్టింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో 13 బంతుల్లో 19 పరుగులు చేసిన రోహిత్, క్రీజులో ఉన్నంతసేపు అసౌకర్యంగా కనిపించాడు. ముంబైలోని విపరీతమైన ఉక్కపోతకు తోడు గాయం తీవ్రత పెరగడంతో, ఫిజియోతో చర్చించిన అనంతరం ఆయన మైదానాన్ని వీడాల్సి వచ్చింది. మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ ఆటగాడు షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ మాట్లాడుతూ, రోహిత్ గాయం ఎంత తీవ్రంగా ఉందో ప్రస్తుతానికి ఖచ్చితంగా చెప్పలేమని పేర్కొన్నాడు. ఇది అభిమానుల్లో కొంత ఆందోళన రేకెత్తించింది. అయితే, తాజాగా అందుతున్న నివేదికల ప్రకారం రోహిత్ శర్మకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొళ్ల రమేష్ తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA

# సమ్మర్‌లో మూడు కొత్త సినిమాలు

ఈ వేసవి వేడిలో ప్రేక్షకులకు కూల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు టాలీవుడ్‌లో చిన్న సినిమాలు సిద్ధమవుతున్నాయి. విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్స్ నుంచి ప్రేమ కథల వరకు విభిన్న జానర్లతో థియేటర్లలో సందడి చేసేందుకు కొన్ని ఆసక్తికర చిత్రాలు ఏప్రిల్ మూడో వారంలో విడుదలకు రెడీ అయ్యాయి. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నిర్మాతగా పరిచయం అవుతున్న తొలి చిత్రం తిమ్మరాజుపల్లి టివి. 90ల నాటి నేపథ్యంలో రూపొందిన ఈ విలేజ్ కామెడీ ఎంట్టంల్గ÷నర్ అప్పటి జీవనశైలిని, గ్రామీణ వాతావరణాన్ని గుర్తు చేసేలా ఉండబోతోంది. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దాదాపు కొత్త నటీనటులతో ఈ సినిమాను తెరకెక్కించారు. సాయితేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతుండగా, దర్శకుడు వి. మునిరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. విభిన్న కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో తిరువీర్ నటిస్తున్న తాజా చిత్రం పాపం ప్రతాప్. ఈ సినిమాలో పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ జంట జీవితంలో కేవలం నాలుగు రోజుల్లోనే ఎదురయ్యే సమస్యల చుట్టూ కథ తిరుగుతుందని సమాచారం. దర్శకుడు ఎస్పీ దుర్గా నరేశ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో అజయ్ ఘోష్, రఘుబాబు, ప్రసాద్ బెహర వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా కూడా ఏప్రిల్ 17న విడుదల కానుంది. యువ హీరో నాగశౌర్య నటించిన 'బ్యాడ్ బాయ్ కార్తీక్' చిత్రం ఈ వారం ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు రామ్ దేశినా తెరకెక్కించిన ఈ యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో హీరోయిన్‌గా విధి నటించింది. దాదాపు మూడు సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమా చివరికి విడుదలకు సిద్ధమైంది. ఏప్రిల్ 17న థియేటర్లలో రిలీజ్ కానుండగా, యూత్ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అంశాలతో రూపొందిన ఈ మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇదే రోజున 'తెరచాప' అనే మరో చిన్న సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం పెద్ద సినిమాల మధ్య చిన్న సినిమాలకు అవకాశాలు తగ్గుతున్నప్పటికీ, మంచి కథ, సహజమైన నటన ఉంటే ప్రేక్షకులు ఆదరిస్తారని మేకర్స్ నమ్ముతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, యూత్‌ను టా÷-గ్గ్ం÷ట్ చేస్తూ ఈ సినిమాలు తెరకెక్కడం విశేషం. ఏప్రిల్ మూడో వారం థియేటర్లలో చిన్న సినిమాల సందడి మొదలవుతుండగా, వీటిలో ఏ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి.

# కొరియన్ కనకరాజు నుంచి కమ్మాహంనిదా' పాట ప్రోమో

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

# జననా యగన్'ను పైరసీ వ్యవహారం

## ఆరుగురిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

కోలీవుడ్ అగ్రకథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జననాయగన్'ను పైరసీ భూతం వేధిస్తోన్న విషయం తెలిసిందే. విడుదలకు ముందే ఈ సినిమా ఆన్‌లైన్‌లో లీక్ కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. చిత్రబృందం ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు. ఆరుగురుని అరెస్ట్ చేశారు. దీనిపై చిత్రబృందం తరఫు లాయర్ పోస్ట్ పెట్టారు సినిమాను లీక్ చేసినందుకు సైబర్ క్రైమ్ విభాగం ఇప్పటికే ఆరుగురిని అరెస్టు చేసింది. సోషల్ మీడియా వేదికగా లీకైన సీన్‌లను ఏ రూపంలోనైనా డౌన్‌లోడ్ చేసినా, షేర్ చేసినా వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. పైరసీని ఫార్వర్డ్ చేసిన వ్యక్తులను కూడా గుర్తించి తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటాం అని నోటీసులు విడుదల చేశారు. కొన్ని డిజిటల్ పరికరాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, పైరసీని షేర్ చేస్తోన్న 300 సోషల్ మీడియా లింక్‌లను తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. విజయ్ చివరి చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సెన్సార్ సర్టిఫికెట్ ప్రక్రియలో జాప్యం కారణంగా విడుదలపై క్లారిటీ రావడం లేదు. ఈ తరుణంలో సినిమా లీక్ కావడంపై మూవీ టీమ్‌తో పాటు ఇండస్ట్రీ మొత్తం ఆందోళన వ్యక్తం చేస్తోంది. చిరంజీవి, కమల్‌హాసన్, రజనీకాంత్ వంటి అగ్రతారలు విజయ్‌కు మద్దతుగా నిలిచారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434